

ఇదైనా సక్సెస్ అవుతుందా?

● వలంటీర్ల పర్యవేక్షణలో నేటినుంచి రేషన్ పంపిణీ

చౌకదుకాణాల వద్ద పేదలు పడిగాపులు కాయాల్సిన అవసరం లేదు. నేరుగా కార్డుదారుల ఇంటి వద్దకే ఎండీయూ వాహనం ద్వారా సరుకులు అందజేస్తామని వైసీపీ ప్రభుత్వం ఆర్భాటంగా చెప్పింది. కొన్ని రోజులకే తమ వీధి చివరికి కూడా వాహనాలు రావడం లేదంటూ కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ప్రతినెలా 50వేల మందికిపైగా కార్డుదారులైతే వాహనం ఎప్పుడొస్తుందో తెలియక సరుకులకు దూరమవుతున్నారు. తాజాగా వలంటీర్ల పర్యవేక్షణలో సరుకులు పంపిణీ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది.

\- చిత్తూరు కలెక్టరేట్



చిత్తూరు గిరింపేటలో రేషన్ పంపిణీ చేస్తున్న ఎండీయూ వాహనం (ఫైల్ ఫొటో)

రేషన్ సరుకుల పంపిణీలో ప్రభుత్వం సోమవారం నుంచి నూతన విధానం అమలు చేయనుంది. ప్రతి గ్రామం, వార్డుల్లో 5-10 మంది కార్డుదారులకు కలిపి ఒక పాయింట్ నిర్దేశిస్తారు. ఎండీయూ వాహనం ఆ ప్రాంతానికి వెళ్లి కార్డుదారులకు సరుకులు పంపిణీ చేయాలి. దీనిని పర్యవేక్షించే బాధ్యతను వలంటీర్లకు అప్పగిస్తున్నారు. పౌరసరఫరాల శాఖకు చెందిన యాప్‌ను వలంటీర్లు తమ సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని ఎప్పటికప్పుడు పంపిణీ వివరాలు అందులో పొందుపరచాలి. ఇందుకోసం ప్రతి వలంటీరుకు నెలకు అదనంగా రూ.750 ఇవ్వనున్నారు. నూతన విధానంపై వలంటీర్లకు అవగాహన కల్పిస్తున్నామని డీఎస్వో శంకరన్ తెలిపారు.

గతంలో చేశారిలా..

ఎండీయూ వాహనం వచ్చే సమయం, ప్రదేశం వివరాలను గతంలో వలంటీర్లు తమ క్లస్టర్ పరిధిలోని వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేసేవారు. కొన్ని రోజులకే ఈ పోస్టులు చేయడం మానేశారు.

బుజ్జగించేందుకేనా..?

కొంతకాలంగా వలంటీర్లు తమకిస్తున్న వేతనం సరిపోవడం లేదని, పెంచాలని, ఉద్యోగాలను క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అక్కడక్కడా ఆందోళనా చేశారు. ఎన్నికల నేపథ్యంలో వీరిని బుజ్జగించడానికే ఈ నూతన విధానం తీసుకొస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. జిల్లాలో దాదాపు 10వేల మంది వలంటీర్లకుగాను ప్రస్తుతం 9,395 మంది పనిచేస్తున్నారు. ప్రస్తుతం పెంచిన మొత్తంతో ప్రతినెలా ప్రభుత్వంపై అదనంగా రూ.70.46 లక్షల భారం పడనుంది.

వారి అవసరం ఏముంది?: డీలర్లు

ఆరు నెలలుగా కార్డుదారులకు కేవలం ఉచిత బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నారు. రాయితీ కందిపప్పు ఊసేలేదు. గోధుమ పిండి, పంచదార నెల విడిచి.. నెల ఇస్తున్నారు. ఇచ్చే అరకొర సరుకుల కోసం వలంటీర్లకు రూ.750 ఇచ్చి, వారితో పర్యవేక్షణ చేయించాల్సిన అవసరం ఏముందని డీలర్లు ప్రశ్నిస్తున్నారు. ఆ ఇచ్చేదేదో తమకే ఇస్తే మరింత బాధ్యతతో సరుకులు పంపిణీ చేస్తాం కదా అని అంటున్నారు.

సంక్రాంతికీ కందిపప్పు కోతే?

సంక్రాంతి పండగకైనా రేషన్ కార్డుదారులందరికీ కందిపప్పు ఇస్తారా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. జిల్లాలో 5.41 లక్షల కార్డులుండగా ఒక్కో కార్డుకు కిలో వంతున 5.41 టన్నుల కందిపప్పు అవసరం. తాజా సమాచారం మేరకు 1.41 టన్నుల కోటా కోత పడినట్లు తెలిసింది. ఇక కందిపప్పుతోపాటు చక్కెర, గోధుమ పిండి, రాగుల కోసం డీడీలు కట్టడానికి డీలర్లు వెనకడుగు వేశారు. దాంతో 1379 మంది డీలర్లలో 25శాతం మందికి జిల్లా యంత్రాంగం రుణసౌకర్యం కల్పించింది. వీరు సరుకులను కార్డుదారులకు అందజేశారు. తీసుకున్న రుణాన్ని బ్యాంకులకు చెల్లించాలి. మరోవైపు జనవరి నెల కోటాగా జిల్లాకు 270 టన్నుల చక్కెర, 200 టన్నుల రాగులు, 25 టన్నుల గోధుమ పిండిని కేటాయించారు.



న్యూ ఇయర్ సందడి

జిల్లావ్యాప్తంగా ఆదివారం సాయంత్రం నుంచే న్యూ ఇయర్ సందడి నెలకొంది. చిత్తూరు నగరంతోపాటు పలు పట్టణాల్లోని ప్రధాన వీధులన్నీ జనంతో కిక్కిరిశాయి. నూతన వస్త్రాలు, పూలబొకేలు, స్వీట్ల కొనుగోళ్లతో దుకాణాలు రద్దీగా కనిపించాయి.

\- చిత్తూరు కల్చరల్

జనంతో కిక్కిరిసిన చిత్తూరు చర్చివీధి (ఇన్‌సెట్లో) పూల బొకేలు కొనుగోలు చేస్తూ..

నేడు 'స్పందన' రద్దు

చిత్తూరు, డిసెంబరు 31: కలెక్టరేట్‌లో సోమవారం జరగాల్సిన స్పందన కార్యక్రమాన్ని అనివార్య కారణాలతో రద్దు చేసినట్లు కలెక్టర్ షన్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ● ఎస్పీ కార్యాలయంలోనూ స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఎస్పీ రిషాంత్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల దూరప్రాంతాల నుంచి అర్జీదారులు జిల్లా కేంద్రానికి రావద్దని అధికారులు సూచించారు.

రెండు ద్విచక్ర వాహనాల దగ్ధం



కాలిపోయిన వాహనం

పూతలపట్టు, డిసెంబరు 31: పాఠశాల ఆవరణలో ఉంచిన రెండు ద్విచక్ర వాహనాలు దగ్ధమయ్యాయి. పూతలపట్టు ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం ఇద్దరు వ్యక్తులు తమ ద్విచక్రవాహనాలను ఉంచారు. ఆదివారం మధ్యాహ్నం ఆ వాహనాలకు నిప్పంటుకోవడాన్ని చూసి స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులొచ్చి.. స్థానికుల సహకారంతో మంటలను ఆర్పేలోగా ఓ ద్విచక్రవాహనం పూర్తిగా దగ్ధం కాగా, మరో వాహనం సగం కాలిపోయింది. ఈ ద్విచక్రవాహనాలకు ఎవరైనా ఆకతాయిలు నిప్పంటించారా లేక విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కాలిందా అనే విషయం తెలియాల్సి ఉంది. ఈ మేరకు ఎస్ఐ రామ్‌భూపాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పుంగనూరులో ఇరువర్గాల ఘర్షణ

రెండు వర్గాలపైనా కేసుల నమోదు

పుంగనూరు, డిసెంబరు 31: పుంగనూరులో ఇరువర్గాల మధ్య శనివారం రాత్రి ఘర్షణ జరిగింది. తమపై దాడి చేసి, దుర్భాషలాడి, గుడిలోకి చెప్పులతో వచ్చారని దళితులు చెబుతుండగా.. తమ జెండా, తోరణాలు తొలగించారని ముస్లింలు ఆరోపిస్తున్నారు. దీంతో ఇరు వర్గాలపైనా పోలీసులు కేసులు నమోదు చేశారు. పుంగనూరు ఏటిగడ్డపాళ్యం దళితులు ఎం.శాంతమ్మ, అంజమ్మ, జ్యోతిష్‌కుమార్, ఈశ్వర్‌బాబు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు వివరాలిలా ఉన్నాయి. ఏటిగడ్డపాళ్యం దళితవాడలో 2020లో ధనకొండ గంగమ్మ ఆలయాన్ని నిర్మించుకున్నారు. సమీపంలోని మొగసాలలో గతంలోనే ముస్లింలు టిప్పుసుల్తాన్ జెండాతోపాటు తోరణాలు ఏర్పాటు చేశారు. శుక్రవారం ఓ దళిత యువకుడి జన్మదిన వేడుకల్లో బాణసంచా పేల్చడం వల్ల ముస్లింలు కట్టిన తోరణాలపై నిప్పు రవ్వలు పడటంతో.. వాటిని తీసి పక్కన పెట్టారు. దీన్ని ఓ వ్యక్తి వీడియో తీసి దళితులు తమ తోరణాలు, జెండాలు తొలగించారని సామాజిక మాధ్యమంలో పోస్టు చేశాడు. శనివారం రాత్రి ఒక్కసారిగా 150మంది ముస్లింలు ఏటిగడ్డపాళ్యం వచ్చారు. దళితుల ఇళ్లలోకి చొరబడి కర్రలు, రాడ్లు, రాళ్లతో దాడి చేసి కులం పేరుతో దూషించి భయభ్రాంతులకు గురిచేశారు. దళిత యువకులు చాలామంది గాయపడ్డారు. భయపడిన ఇంకొందరు గంగమ్మ ఆలయంలోకి వెళ్లారు. దాంతో ఇటుకరాళ్లు, రాళ్లు, చెప్పులు, కర్రలు ఆలయంలోకి విసిరారు. ఈ దాడిలో జ్యోతిష్‌కుమార్‌కు తీవ్రగాయాలవడంతో ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స చేయించుకున్నాడు. విషయం తెలియగానే శనివారం రాత్రే పుంగనూరు సీఐ రాఘవరెడ్డి.. సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి ఇరువర్గాలను చెదరగొట్టారు. ఈ సందర్భంగా తమను కులం పేరుతో దూషించి, ఇళ్లలోకి చొరబడి దాడులు చేయడమే కాకుండా ఆలయంలోకి చెప్పులతో రావడం సరికాదని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని దళితులు కోరడంతో ఆదివారం విచారణ చేసి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.





దళితులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ జాగరణ సమితి - పోలీసులతో మాట్లాడుతున్న బీజేపీ నాయకుడు ప్రేమ్‌కుమార్

న్యాయం చేయాలంటూ ర్యాలీ

హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ముస్లింలు ప్రవర్తించడం, దళితులపై దాడి చేయడం అమానుషమని హిందూ జాగరణ సమితి, ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ, దళిత సంఘ నాయకులు ఆరోపించారు. ఆదివారం ఏటిగడ్డపాళ్యం దళితులతో కలిసి పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా అంబేడ్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి, అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు ప్రేమకుమార్, హిందూజాగరణ సమితి ప్రతినిధి త్రిమూర్తిరెడ్డి తదితరులు మాట్లాడుతూ ఆలయంపై రాళ్లు, చెప్పులు, కర్రలు విసరడం, దళితులపై దాడులు చేసిన వారిపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పలు సంఘాల నాయకులు పరమేశ్, శివకుమార్, భాస్కర్, రెడ్డెప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాలతో చర్చించిన డీఎస్పీ

ఆదివారం రాత్రి పుంగనూరు పోలీస్‌స్టేషన్‌లో పలమనేరు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి ఇరువర్గాలతో ఈఘటనపై చర్చించారు. మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎన్.అశోక్ మాట్లాడుతూ దళితులపై దాడులు చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. బాధితులూ అలాగే విన్నవించారు. ఇక మున్సిపల్ చైర్మన్ అలీంబాషా, వైసీపీ నాయకులు అమ్ము, షరీఫ్ తదితర నాయకులు ఇరువర్గాలతో మాట్లాడి తప్పుచేసిన వారిని దండించి కేసులు లేకుండా రాజీ చేయాలని డీఎస్పీని కోరారు. అయితే దళితులు కేసు కావాలని పట్టుబట్టడంతో పోలీసులు ఇరువర్గాలపైనా కేసులు నమోదు చేశారు.

కేసులిలా.. : ఏటిగడ్డపాళ్యంకు చెందిన ఈశ్వర్ బాబు ఇచ్చిన ఫిర్యాదుతో ముజాహిత్ మరో ఎనిమిది మందితోపాటు ఇతరులపై ఓ కేసు నమోదైంది. వసీం ఇచ్చిన ఫిర్యాదుతో ఈశ్వర్‌బాబుతోపాటు మరో ముగ్గురిపై, ముజాహిత్ ఫిర్యాదుతో ఈశ్వర్‌బాబుపై మరో కేసు నమోదైంది. అంటే దళితులపై రెండు, ముస్లింలపై ఓ కేసు నమోదు చేశారు. అన్నీ బెయిల్‌బుల్ కేసులని పోలీసులు తెలిపారు.

ప్రశాంత ఎన్నికలకు ప్రణాళికలు సిద్ధం చేయండి : ఎస్పీ



రిషాంత్‌రెడ్డి

చిత్తూరు, డిసెంబరు 31: అసెంబ్లీ, పార్లమెంటరీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎస్పీ రిషాంత్‌రెడ్డి ఆదేశించారు. ఆదివారం పోలీసు శిక్షణ కేంద్రలో డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలతో నెలవారీ సమీక్ష నిర్వహించారు. ప్రజలు నిర్భయంగా ఓటు వేయడానికి అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు అధికారులు ప్రతి గ్రామాన్నీ సందర్శించి, పల్లెనిద్ర చేయాలని చెప్పారు. పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ఇప్పటినుంచే వాహన తనిఖీలను ముమ్మరంగా చేపట్టాలన్నారు. పెండింగ్‌లోని కేసులపైనా ఆరా తీశారు. నిందితులకు త్వరగా శిక్ష పడేలా చూడాలని సూచించారు. మహిళలు, చిన్నారుల ఫిర్యాదులపై సత్వరం స్పందించాలన్నారు. అనంతరం కేసుల ఛేదనలో ఉత్తమ ప్రతిభ చూపినవారికి, ఆస్పత్రి వద్ద ఔట్‌పోస్టు పోలీసు స్టేషన్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసిన సిబ్బందిని నగదు అవార్డులతో సత్కరించారు. సమావేశంలో ఏఎస్పీ సుధాకర్, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసులురెడ్డి, మూడు సబ్ డివిజన్ల డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

అడ్డదారిలో టీటీడీ అగరబత్తీల అట్టపెట్టెలు





మందుల రవాణాలో అగరబత్తీల అట్టపెట్టెలు - అగరబత్తీల పార్సిల్‌కు వినియోగించే అట్టపెట్టెను మందులు, మాత్రల రవాణాకు వినియోగించుకొంటున్న తిరుపతికి చెందిన మెడికల్ ఏజన్సీ

పలమనేరు, డిసెంబరు 31 : టీటీడీ విక్రయించే అగరబత్తీలను ప్యాకింగ్ చేసే అట్టపెట్టెలు అడ్డదారి పడుతున్నాయి. కొన్నేళ్లుగా టీటీడీ భక్తులకు తిరుమలలోని లడ్డూ విక్రయ కేంద్రం వద్ద అగరబత్తీలను కూడా విక్రయిస్తోంది. అక్కడే కాకుండా టీటీడీ నడుపుతున్న వివిధ ప్రముఖ దేవాలయాల వద్ద కూడా ఈ అగరబత్తీలను విక్రయిస్తుంటారు. అయితే ఈ అగరబత్తీలను ప్యాకింగ్‌కు వాడే అట్టపెట్టెలు అడ్డదారి పడుతున్నాయి. ఈ అట్టపెట్టెలపై టీటీడీ లోగో కూడా ముద్రించబడి ఉంటుంది. అయినా ఈ అట్టపెట్టెలను తిరుపతిలోని ఒక ప్రముఖ మందుల, మాత్రల ఏజన్సీ వినియోగించుకొంటోంది. తిరుపతినుంచి పలమనేరుకు వస్తున్న మందులు, మాత్రలు ఈఅట్టపెట్టెల్లో వస్తున్నాయి. టీటీడీకి సంబంధించిన ఈ అట్టపెట్టెలు ప్రయివేటు ఏజన్సీలకు ఎవరు అందిస్తున్నారు, కేవలం అట్టపెట్టెలనేనా లేక అగరబత్తీలు కూడా అడ్డదారి పడుతున్నాయా టీటీడీ విజిలెన్స్ నిఘా వేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.





కార్వేటినగరంలో నిరసన దీక్ష - పలమనేరులో ఆటపాటలతో నిరసన

20 రోజులైనా పట్టించుకోరా?

ప్రభుత్వ వైఖరిపై అంగన్వాడీల ఆవేదన

చిత్తూరు, డిసెంబరు 31: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 20 రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోరా అంటూ ప్రభుత్వ వైఖరిపై అంగన్వాడీ వర్కర్లు, సహాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం కూడా పలు రూపాల్లో తమ నిరసన తెలిపారు.

● చిత్తూరులో ఆదివారం గాంధీవిగ్రహం వద్ద ధర్నా చేశారు. ఆ సంఘ నేతలు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు. వీరికి వివిధ ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

● కుప్పం సీడీపీవో కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షను చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాధాలు చేశారు. ● పలమనేరులోని ఐసీడీఎస్ కార్యాలయం వద్ద తమ గోడును ఆటపాటల రూపంలో తెలిపారు. వీరికి ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు మద్దతు పలికారు.

● పుంగనూరు సీడీపీవో కార్యాలయం వద్ద ధర్నా చేశారు.

● కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. సాయంత్రం ప్రభుత్వం చేసిన మోసంపై కోలాటాల రూపంలో నిరసన వ్యక్తం చేశారు.

చెరువులోకి దూసుకెళ్లిన కారు

● ఇద్దరు చెన్నైవాసుల మృతి

● క్షేమంగా బయటపడ్డ ముగ్గురు యువకులు





కెప్టెన్ ప్రభాకర్, స్టీపెన్ రాజు మృతదేహాలు

కేవీబీపురం, డిసెంబరు 31 : చెరువులోకి కారు దూసుకెళ్లిన ఘటనలో ఇద్దరు మృతిచెందారు. దీంతో ఆయా కుటుంబాల్లో విషాదం నెలకొంది. ఎస్‌ఐ సునీల్ కథనం ప్రకారం.. తమిళనాడుకు చెందిన కెప్టెన్ ప్రభాకర్(31), స్టీఫెన్ రాజు(31), కమల్‌రాజు(29), దినేష్(30), మారుతి(28) స్నేహితులు. వీరు విహార యాత్ర కోసమని ఆరె గ్రామం వద్ద ఉన్న జలపాతానికి శనివారం సాయంత్రం వచ్చారు. రాత్రి అక్కడే బస చేశారు. ఆదివారం పగలంతా అక్కడే గడిపి సాయంత్రం 4గంటల సమయంలో కారులో తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో కారు అదుపుతప్పి మిద్దికండ్రిగ గ్రామం వద్ద ఉన్న పెద్ద చెరువులోకి దూసుకెళ్లి మునిగిపోయింది. స్థానికులు గుర్తించి వెంటనే కారు అద్దాలు పగులగొట్టి ముగ్గురిని కాపాడారు. అప్పటికే కెప్టెన్ ప్రభాకర్, స్టీఫెన్‌రాజు మృతి చెందారు.వారి మృతదేహాలను ఎస్‌ఐ సునీల్ శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు.ప్రాణాలతో బయటపడిన వారిని కేవీబీపురం పీహెచ్‌సీకి తరలించి వైద్యం చేయించారు.

మద్యం మత్తే ప్రాణాలు తీసిందా?

కారు చెరువులో మునిగిన ఘటనలో ప్రాణాలతో బయటపడ్డ ముగ్గురిలో కమల్‌రాజు చెన్నైలోని బిగ్‌బజార్‌లో సేల్స్‌మ్యాన్‌గా పనిచేస్తున్నాడు. మారుతి, దినేష్ సివిల్ ఇంజినీరింగ్ పూర్తిచేసి ఉద్యోగాలు చేసుకుంటున్నారు. చనిపోయిన కెప్టెన్ ప్రభాకర్ వివాహితుడు కాగా స్టీఫెన్‌రాజుకు వచ్చే నెలలో వివాహం జరగాల్సి వుంది. అధికంగా మద్యం సేవించి నడపడం వల్లే కారు చెరువులోకి వెళ్లినట్టు భావిస్తున్నారు.

క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

ఐరాల, డిసెంబరు 31: ఐరాలలోని పాతపాళ్యం వద్ద ఆదివారం టీడీపీ, జనసేన నాయకులు కలసి క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. టోర్నమెంట్‌లో పాల్గొడానికి 35 టీమ్‌లు విచ్చేసినట్లు నిర్వాహకులు, దాతలు మోతుకూరి సోమశేఖర్ నాయు డు, సన్నపనేని వెంకటేష్ తెలిపారు. టోర్నమెంట్‌ను జనవరి 13వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. చిత్తూరు మాజీ కార్పొరేటర్ వసంత్ నాయుడు, టీడీపీ సీనియర్ నాయకుడు జయచంద్రయ్య, జనసేన పార్టీ ఇన్‌చార్జి చైతన్య, ప్రతాప్ నాయుడు, మనోహర్ నాయుడు, నటరాజ్, ప్రసాద్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మళ్లీ సీఎం కావాలి : టీడీపీ



పుష్పరాజ్, దేవరాజులురెడ్డి, సుబ్రమణ్యంను సన్మానిస్తున్న టీడీపీ నేతలు

గంగాధరనెల్లూరు, డిసెంబరు 31: ఆంధ్ర రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఏ ర్పడి దేశంలోనే ప్ర త్యేక గుర్తింపు సాధించాలంటే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు మళ్లీ సీఎం కావాలని నెల్లేపల్లె, బుక్కాపట్నం సర్పంచ్‌లు పుష్పరాజ్, దేవరాజులురెడ్డి అన్నారు. వీరు శనివారం కుప్పంలో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. అందులో భాగంగా మండలంలోని నెల్లేపల్లెలో ఆదివారం పుష్పరాజ్, దేవరాజులురెడ్డిలతో పాటు నెల్లేపల్లె మాజీ ఎంపీటీసీ సుబ్రమణ్యంలను టీడీపీనేతలతో కలిసి టీఎన్‌ఎస్‌ఎఫ్ అధికార ప్రతినిధి కేతినేని లోకేష్ నాయుడు గజమాలతో సన్మానించారు. పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి దేవసుందరం, మండల టీడీపీ ప్రధానకార్యదర్శి జ్యోతీశ్వర్‌రెడ్డి, నేతలు సునీల్ నాయుడు, జ్యోతీశ్వరన్, శేఖర్, సాగర్, మురగయ్య, శ్రీనివాసులు, ప్రశాంత్, గిరి, గోపి, వడివేలు, జయప్రకాష్, రాజేష్‌లు పాల్గొన్నారు.

నేడు సామాజిక పెన్షన్ పంపిణీ లేనట్లే?

చిత్తూరు (సెంట్రల్), డిసెంబరు 31: ప్రతి నెలా ఒకటవ తేదీ నుంచి అర్హులైన లబ్ధిదారులకు అందించే సామాజిక పెన్షన్ పంపిణీ 2024 జనవరి ఒకటవ తేదీన లేనట్లేనని తెలిపోయింది. ప్రస్తుతం నెలకు రూ.2750కు పెన్షన్ ఇస్తుండగా, జనవరి నుంచి ఆ మొత్తం రూ.3 వేలకు చేరింది. ఈ క్రమంలో తొలి రోజున పెన్షన్ పంపిణీ లేకుండా జనవరి 3వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఆయా నియోజకవర్గాల్లో అధికార పార్టీ ఇన్‌చార్జిల సమక్షంలో పెన్షన్ ఇచ్చేందుకు వైసీపీ ప్రభుత్వం తీర్మానించినట్లు సమాచారం.

యూటీఎఫ్ క్యాలెండరు ఆవిష్కరణ

విజయపురం, డిసెంబరు 31: మండల కేంద్రమైన విజయపురం విద్యావనరుల కార్యాలయ ఆవరణంలో ఆదివారం 2014 యూటీఎఫ్ క్యాలెండర్, డైరీని ఎంఈవో ఆంజనేయులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మణిగండన్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వంశీకృష్ణా, మండల యూటీఎఫ్ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

బంగారుపాళ్యం, డిసెంబరు 31: మండలంలోని మొగిలీశ్వరస్వామి ఆలయంలో కరణం కులసంఘ క్యాలెండర్‌ను సంఘ అధ్యక్షుడు షణ్ముగ పిళ్ళై ఆదివారం ఆవిష్కరించారు. గౌరవాధ్యక్షుడు తులసీరామ్, భాస్కర్ పిళ్ళై, రవీంద్ర ప్రసాద్, సుబ్రహ్మణ్యం పిళ్ళై, శంకర్ పిళ్ళై పాల్గొన్నారు.

పలమనేరు
కుప్పం/పుంగనూరు

యూటీఎఫ్ క్యాలెండరు ఆవిష్కరణ



పలమనేరు, డిసెంబరు31 : యూటీఎఫ్ ముద్రించిన 2024 సంవత్సరం క్యాలెండర్లను ఆదివారం ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓలు లీలారాణి, బాలసుందరం ఆవిష్కరించారు. అలాగే నూతన డైరీ, అధ్యాపక దర్శిని కూడా ఆవిష్కరించారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం 2022 నుంచి చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు ఇందుకోసం జిల్లా కేంద్రంలో జనవరి 3వ తేది చేపడుతున్న ధర్నాకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు హరిగోవిందయ్య, వేమచంద్రారెడ్డి, హరికృష్ణ, నాగరాజు, భాస్కర్ పాల్గొన్నారు. యూటీఎఫ్ డివిజన్ కార్యాలయం వద్ద కూడా డైరీలు, క్యాలెండర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిలర్ సీపీ ప్రకాష్, నాయకులు ఎ.కృష్ణమూర్తి, పీసీబాబు, కె.ప్రసన్నకుమార్, ఈశ్వర్ ప్రసాద్, మంజుల, దయానందుడు, ఇందిర భాస్కరయ్య, రామ్మోహన, ఆరిఫ్, మునిరాజ, అమీర్‌వల్లి, హరీష్, మురగయ్య, రామ్మూర్తి, సుబ్రమణ్యం, భానుమూర్తి, వెంకటేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలను మోసగించిన జగన్ : చల్లా



రొంపిచెర్లలో మాట్లాడుతున్న చల్లారామచంద్రారెడ్డి

రొంపిచెర్ల; డిసెంబరు31: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసగించిన వైఎస్ జగన్‌ను రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన స్వగృహం వద్ద సోమల, రొంపిచెర్ల మండల నాయకులు, కార్యకర్తలకు బాబు ష్యూరిటీ-భవిషత్‌కు గ్యారెంటీ కార్యక్రమంపై సమీక్షించి వారికి దిశానిర్దేశాలు చేశారు. టీడీపీ-జనసేన కలయిక శుభప్రదమని పేర్కొన్నారు. సమావేశంలో షేక్ కరీముల్లా, పెద్దవీరన్నగారి శివశంకర్, చాణిక్య, పిఎం.మల్లికార్జున, మండపల్లె రఘు, నాగిశెట్టినాగరాజ, శశికుమార్, గూడూరు హరిబాబు, నాగార్జున, గురుమూర్తి, సహదేవ, హరికృష్ణ, సమ్యద్‌బాషా పాల్గొన్నారు.

గంగమ్మ నామస్మరణతో మార్మోగిన బోయకొండ



చౌడేపల్లె, డిసెంబర్31: ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ ఆదివారం గంగమ్మ నామస్మరణతో మార్మోగింది. ఉదయం అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి, స్వర్ణాభరణాలతో, పూలతో అలంకరించి, ధూప దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. భక్తుల ఏర్పాట్లను ఆలయ చైర్మన్ నాగరాజరెడ్డి, ఈవో చంద్రమౌళి పర్యవేక్షించారు.

గ్రామీణ ప్రాంతాలకు మానవత సేవలు



సమావేశంలో మాట్లాడుతున డాక్టర్ ప్రభాకర్

పుంగనూరు రూరల్, డిసెంబరు31: గ్రామీణ ప్రాంతాలకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సేవలను విస్తృతం చేయడానికి కృషి చేస్తున్నట్లు పుంగనూరు సంస్థ అధ్యక్షుడు డాక్టర్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం విశ్రాంత ఉద్యోగుల భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరైనా మృతి చెందితే ఫ్రీజర్‌బాక్సులు, శాంతిరథం అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం, పార్కుల్లో బెంచీలు ఉచితంగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సేవలను గ్రామీణ ప్రాంతాలకు అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సభ్యులు చెంగారెడ్డి, నందీశ్వరయ్య, రెడ్డెప్పరెడ్డియాదవ్, హరినాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి తప్పు చేసినట్లు నిరూపిస్తే మూకుమ్మడి రాజీనామాలు : ఎమ్మెల్సీ



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భరత్

కుప్పం, డిసెంబరు 31: కుప్పంలో కప్పం తీసుకు నేందుకే మంత్రి వస్తారన్న చంద్రబాబు వ్యాఖ్యలను ఎమ్మెల్సీ భరత్ తీవ్రంగా తప్పు పట్టారు. ఆదివారం కుప్పంలో మీడియాతో భరత్ మాట్లాడుతూ పెద్దిరెడ్డి తప్పు చేసినట్లు నిరూపిస్తే తామంతా ముకుమ్మడి రాజీనామాలకు సిద్ధమన్నారు. చంద్రబాబు వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. కుప్పానికి ఆయన ఏమిచేశారో చెప్పకుండా.. తమపై ఆరోపణలకే పరిమితమవ్వడం సిగ్గుచేటన్నారు. తాము అధికారంలోకి వచ్చాక రూ.2500 కోట్లతో కుప్పాన్ని అభివృద్ధి చేశామన్నారు. డీకేటీ భూములకు ఎన్నడైనా ఓరిజినల్ సర్టిఫికెట్లు ఇచ్చారా..? భూములను గౌనివారి శ్రీనివాసు లు, చంద్రశేఖర్ కబ్జా చేశారన్నారు. ఆయన సమక్షంలో టీడీపీ నాయకులు జనసేనలో చేరారా..? లేక జనసేన నేతలు టీడీపీలో చేరారో అర్థంకావడం లేదన్నారు.

జాతీయ కబడ్డీ పోటీలకు చౌడేపల్లె విద్యార్థులు



చౌడేపల్లె, డిసెంబర్31: జనవరి 3 నుంచి అండర్-17 జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు జరుగుతాయని పీడీ రామచంద్ర పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అండర్-17 బాలికల జట్టుకు గత మూడు రోజులుగా ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు జైపూర్‌లో జనవరి 3 నుంచి 8 వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో పీడీలు వెంకటేశ్వర్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జరావారిపల్లిలో భగవద్గీత ప్రచారం



పలమనేరు, డిసెంబరు31 : పలమనేరు మండలం జరావారి పల్లిలో ఆదివారం ఇందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. త్రైత సిద్ధాంత ఆదికర్త ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర్లు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక పలమనేరు, బంగారుపాళ్యం కమిటీల అధ్యక్షులు భాస్కర్, డి.బాలాజి, సభ్యులు రాజేంద్ర, హేమంత్, జ్యోతి, రెడ్డెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

రొంపిచెర్ల: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోమవారం మండలంలో పర్యటిస్తున్నట్లు ఎంపీడీవో రాజేంద్ర తెలిపారు. రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాలలో పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేస్తారని చేస్తారని చెప్పారు. మంత్రి పర్యటన విజయవంతం చేయాలని ఎంపీపీ పురుషోత్తంరెడ్డి అన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకూ ఉద్యమమే



కుప్పం, పుంగనూరులలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

కుప్పం, డిసెంబరు 31: అంగన్వాడీల సమస్యలను పరిష్కరించే వరకు ప్రభుత్వంపై ఉద్యమాన్ని విరమించేది లేదని సీఐటీయూ నాయకురాలు లలిత అన్నారు. కుప్పంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేస్తున్న సమ్మె ఆదివారంనాడు కూడా కొనసాగింది. ఈ సందర్భంగా లలిత మాట్లాడుతూ రోజుల తరబడి రోడ్డెక్కి నిరసనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంపట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా తాడోపేడో తేల్చుకుని తీరుతామని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.

పలమనేరు : పలమనేరులో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు ఆదివారం ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ఆటపాటలతో తమ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆదివారం కూడా తమ ఆందోళనలను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 రోజులుగా తాము తమ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు నెలకు జీతం రూ. 26 వేలు చెల్లించాలని, సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలని, పాదయాత్ర సందర్భంగా జగన్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని డిమాండు చేశారు. తమన్యాయమైన కోర్కెలు పరిష్కరించేంత వరకు తమ ఆందోళనలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు గిరిధరగుప్తా, మంజునాథ్, ఇషాక్, చిలకమ్మ, భారతి, శాంతి, అనసూయ, లత, ధనమ్మ, గాయత్రి, నీరజ, ఉష, సుమ, లక్ష్మి, హిందు, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు రూరల్ : ముఖ్యమంత్రి జగన్ అంగన్వాడీ కార్యకర్తల కష్టాలను గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ఆదివారం పుంగనూరు ఐసీడీఎస్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ గత 20 రోజులుగా వివిధ రకాల ఆందోళనలు, నిరసనలు తెలిపినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దారుణమన్నారు. హక్కుల కోసం పోరాటం చేయడం ప్రభుత్వానికి ఇష్టం లేదని, అందువల్ల తమ ఆందోళనలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘప్రతినిధులు విజయకుమారి, రమణమ్మ, సునీత, కల్పన, అర్చన, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

కుప్పం అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం : టీడీపీ

రామకుప్పం, డిసెంబరు 31: కుప్పం నియోజకవర్గంలో టీడీపీ పాలనలో జరిగిన అభివృద్ధి, వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధమని, వైసీపీ నేతలు సిద్ధంకావాలని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, నాయకులు మునస్వామి, ఆనందరెడ్డి సవాలు విసిరారు. ఆదివారం రామకుప్పం టీడీపీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్‌లు చంద్రబాబుపై చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. మూడు రోజుల కుప్పం పర్యటనకు లభించిన అపూర్వ ప్రజా స్పందనను చూసి వైసీపీ నేతలకు మతిభ్రమించి మాట్లాడుతున్నరని ధ్వజమెత్తారు. కుప్పంలో భారీ ఓటమి తప్పదని భావించిన వైసీపీ నేతలు కుప్పంలో టీడీపీ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు. తమ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని, వైసీపీ నేతలు సిద్ధమా అంటూ సవాలు విరిరారు. చర్చకు వారు సుముఖత లేకపోతే క్షేత్రస్థాయిలో చంద్రబాబు పాలనలో జరిగిన అభివృద్ధిని మీడియా సమక్షంలో చూపుతామన్నారు. హంద్రీ-నీవా కుప్పం కెనాల్ పనులు తమ హయాంలో 73 శాతం పూర్తికాగా, మిగిలిన శాతం పనులు వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. ప్రశాంతంగా ఉన్న కుప్పంలో వైసీపీ అరాచకాలు, అక్రమ కేసులు, భూదందాల తప్పా అభివృద్ధి శూన్యమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరసింహులు, ఆంజనేయరెడ్డి, కృష్ణానాయక్, విశ్వనాథ్, వెంకటాచలం, జయశంకర్, గంట్లరెడ్డి, మహ్మద్‌రఫీ, మనోహర్, వెంకటరమణ, విజయకుమార్‌రెడ్డి, జ్ఞానశేఖర్, రామలింగారెడ్డి, మంజునాథ, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



రామకుప్పం టీడీపీ కార్యాలయంలో మాట్లాడుతున్న టీడీపీ నేతలు

7న కృష్ణదేవరాయల విగ్రహావిష్కరణ

సదుం, డిసెంబరు 31: ఈనెల 7వ తేదీన పుంగనూరులోని బైపాస్ రోడ్డులో జరగనున్న శ్రీకృష్ణదేవరాయలు 7న కృష్ణదేవరాయల విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు పోకల అశోక్ కుమార్ కోరారు. ఆదివారం సదుం జాండ్రపేటలో బలిజ సేవా సంఘ సమావేశం జరిగింది. అనంతరం విగ్రహావిష్కరణకు సంబంధించి వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పుంగనూరు మునిసిపల్ మాజీ చైర్మన్ కొండవీటి నాగభూషణం, మదనపల్లె మునిసిపల్ వైస్-చైర్మన్ జింకా చలపతి, నాయకులు నానబాల గణేశ్, ఆకుల శ్రీనివాసులు, నాగరాజ, సుబ్రహ్మణ్యం, వెంకటరామయ్య, గణేశ్, శేషగిరి, కుమార్, హనుమంతు, జగదీష్ పాల్గొన్నారు.

సోమల : ఈనెల 7న కృష్ణదేవరాయల క్యాంస విగ్రహ ఆవిష్కరణకు అధిక సంఖ్యలో బలిజ కుటుంబ సభ్యులు తరలి రావాలని సోమల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో పోకల అశోక్ కుమార్ కోరారు.



వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బలిజ సంఘం నేతలు

మానసిక ఒత్తిడిలో ప్రభుత్వోద్యోగులు

పలమనేరు, డిసెంబరు31 : వృత్తిపరంగాను, ఆర్థికంగా రాష్ట్రంలో ఉద్యోగులు తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉన్నారని పలమనేరు తాలూకా ఎన్జీఓ సంఘ నాయకుడు ఆనందబాబు పేర్కొన్నారు. ఆదివారం పలమనేరు ఎన్జీఓ హోం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు దాచుకొన్న జీపీఎఫ్, ఏపీజీఎల్ఐసీ నుంచి రుణాలను కూడా ప్రభుత్వం విడుదల చేయకపోవడం వల్ల, సరండర్ లీవులు, పీఆర్‌సీ బకాయిలు, ఐఆర్ ప్రకటించకపోవడం వలన ఉద్యోగులు మానసిక ఒత్తిడికి గురికావలసి వస్తోందన్నారు. సంఘం కార్యదర్శి జయమ్మ మాట్లాడుతూ పాతపెన్షన్ విధానాన్నే పునరుద్ధరించాలని డిమాండు చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్ మాట్లాడుతూ అంగన్వావాడీ, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు, ఆశవర్కర్లు, మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండు చేశారు. ఈ సమావేశంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘ నాయకులు హరి, రమణ, సంఘం ఉపాధ్యక్షులు సోమసుందర్‌రెడ్డి, మోహన్ రామ్‌ప్రసాద్, శ్రీనివాసులు, మొగిలప్ప, ఉషారాణి, జయ, ప్రభావతి, సురేంద్ర, షమీం, బిందు, వళ్లి, వెంకటాచలపతి, దాము, రాజశేఖర్, నాగేశ్వరి, తదతరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆనందబాబు

ఘనంగా పుంగనూరులో చిల్డ్రన్స్ ఫెస్టివల్



చిల్డ్రన్స్ ఫెస్టివల్స్‌కు వస్తున్న పిల్లలు

పుంగనూరు, డిసెంబరు31: పిల్లల్లో నైపుణ్యత గుర్తించి ప్రోత్సహించేందుకు పుంగనూరు లయన్స్‌క్లబ్ నోబుల్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఆదివారం మంగళం కాలనీ అక్షర ఇంగ్లీషు మీడియం పాఠశాల ఆవరణలో మండల పరిధిలోని 24 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 364మంది సింగింగ్, మూకీ, యోగ, డ్రామా, భరతనాట్యం, కూచిపూడి, కల్చరల్ ప్రోగ్రామ్స్ తదితర కళలపై పోటీలు నిర్వహించారు. విజేతలకు మున్సిపల్ కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి, సీఐ రాఘవరెడ్డి, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా పీఆర్వో డాక్టర్ శివ, లయన్ డాక్టర్ సరళ, ముత్యాలు, వరదారెడ్డి, త్రిమూర్తిరెడ్డి, సురేశ్, రజీఅహ్మద్, సుధాకర్‌రావు, బాలసుబ్రహ్మణ్యం, మహేంద్ర, మహిపాల్‌రెడ్డి, కేశవరెడ్డి, సురేంద్ర, భాస్కర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ సింహగర్జనను విజయవంతం చేయాలి

పుంగనూరు, డిసెంబరు31: ఈనెల 10న అనంతపురంలో జరిగే రాయలసీమ సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీవై పార్టీ అధినేత బి. రామచంద్రయాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష నాయకులు ఇద్దరూ రాయలసీమ ప్రాంతానికి చెందిన వారైనా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది ఏమీలేదని విమర్శించారు. సాగు, తాగునీటి కోసం ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. యువత ఉద్యోగాలులేక వలసలు వెళుతున్నారన్నారు. ఇద్దరు మోసపూరిత వాగ్దానాలు చేయడం తప్ప ప్రయోజనం లేదన్నారు.

వి.కోటకు చేరుకున్న కృష్ణా జలాలు



వి.కోట, డిసెంబరు31: హంద్రీ-నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు వి.కోట మండలం కృష్ణాపురం వరకు చేరుకున్నాయి. కొన్ని రోజులుగా అసంపూర్ణంగా ఉన్న కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులను ఇటీవల పునః ప్రారంభించారు. దీంతో రెండు రోజుల క్రితం బైరెడ్డిపల్లె మండలానికి చేరుకున్న నీటి ప్రవాహం ఆదివారానికి వి.కోట మండలం కుమ్మరమడుగు సమీపంలోని కృష్ణాపురం లిఫ్టు వరకు వచ్చాయి. అక్కడ కాల్వ పూర్తి సామర్థ్యం నిండితే లిఫ్టు ద్వారా నీటిని మండల పరిధిలోని పడమర ప్రాంతానికి చేరుకుని పెద్దబరిణేపల్లె మీదుగా రామకుప్పం మండలంలోకి ప్రవేశించనున్నాయి. అయితే నెర్నపల్లె సమీపంలోని మిట్టూరు వరకు చేరుకున్న జలాలు అటుగా ముందుకు సాగలేదు.

ఉచిత గుండె పరీక్ష శిబిరం విజయవంతం



కుప్పం, డిసెంబరు 31: కుప్పంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ వారియర్స్ ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రం కోలార్ నారాయణ హృదయాలయ, బీఆర్డీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిల సౌజన్యంతో ఉచిత గుండె పరీక్ష శిబిరం నిర్వహించారు. సుమారు ఐదుగురిని పరీక్షించి, వారిలో 4 గురికి గుండెకు సంబంధించిన వ్యాధి ఉన్నట్లు నిర్ధారించారు. ఈ నలగురిని గుండె శస్త్రచికిత్సకు సిఫార్సు చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ మహేశ్, కుప్పం అధ్యక్షుడు సత్యేంద్రశేఖర్, సెక్రటరీ సెల్వం, కోశాధికారి ప్రసాద్, డైరెక్టర్లు సుదర్శన్, కృష్ణమూర్తి, శివప్రసాద్, మతిన్, చరణ్, గిరిధర్, నారాయణ హృదయాలయ, బీఆర్డీ ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఫిబ్రవరి 29లోపు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

పలమనేరు, డిసెంబరు31 : రాష్ట్రప్రభుత్వ రిటైర్డు ఉద్యోగులు వారి లైఫ్ సర్టిఫికెట్లను ఫిబ్రవరి 29లోపు ఆన్‌లైన్‌లో సమర్పించాలని రిటైర్డు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వి.గురురాజారావు తెలిపారు. ఆమేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పెన్షనర్లు తమ పీపీఓ, సీఎఫ్ఎంఎస్ ఆధార్, పాన్, బ్యాంకు అకౌంటు నంబరు, తమ సెల్‌ఫోన్ నంబరును తప్పక తీసుకొని సబ్ ట్రెజరీ కార్యాలయం కు వెళ్లాలన్నారు. అక్కడ జీవన్ ప్రమాణ్ పోర్టరు ద్వారా లైఫ్ సర్టిఫికెట్‌ను పంపవచ్చన్నారు. అనారోగ్యంతో మంచానికే పరిమితమైన పెన్షనర్లు నిర్ణీత దరఖాస్తులో ఫొటోలు అతికించి కుటుంబసభ్యుల ద్వారా సంబంధిత సబ్‌ట్రెజరీ కార్యాలయాల్లో అందజేయాల్సి వుంటుందన్నారు. అధికారులు వీడియో కాల్ ద్వారా పెన్షనర్లను చూసి దరఖాస్తును ఆమోదిస్తారని తెలిపారు.

పీఆర్‌టీయూ అసోసియేట్ అధ్యక్షుడిగా జీవీ రమణ



పుంగనూరు రూరల్, డిసెంబరు 31:పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా పుంగనూరుకు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు జీవీ రమణ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం విజయవాడలో జరిగిన రాష్ట్రకార్యవర్గ సమావేశంలో ఎన్నికలు నిర్వహించగా ఏకగ్రీవంగా జీవీ.రమణను ఎన్నిక చేసినట్లు రాష్ట్ర ప్రధానకార్యదర్శి గిరిప్రసాద్ రెడ్డి ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఉపాధ్యాయ మార్గదర్శిని ఆవిష్కరణ



పలమనేరు, డిసెంబరు31 : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ముద్రించిన ఉపాధ్యాయ దర్శిని పుస్తకాలను ఏపీటీఎఫ్ కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షురాలు దీపాదేవి, జిల్లా కార్యదర్శి గురుమూర్తి మాట్లాడుతూ ఏపీటీఎఫ్ 2023 సంవత్సరంలో విడుదలైన జీవోలన్నింటిని ఉపాధ్యాయ మార్గదర్శిని 48 పేరిట విడుదల చేశామన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుదర్శనాచారి, అబిదాలి, చిరంజీవి, మేనక, బాలసుబ్రమణ్యం, చంద్రశేఖరయ్య, తులసినాథం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

షాదీ మహల్ నిర్మాణ పనుల పరిశీలన



సోమల, డిసెంబరు 31: సోమలలో షాదీమహల్ కాంక్రీట్ పనులను ఆదివారం పుంగనూరు పంచాయతీ రాజ్ డీఈ ప్రసాద్ పరిశీలించి, పనులు వేగవంతం చేయాలని కోరారు. అలాగే తాగునీటి సౌకర్యం కోసం రూ.4లక్షలతో బోరు డ్రిల్లింగ్, ప్రహరీ నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం పెద్దఉప్పరపల్లె, కందూరులో జరుగుతున్న పనులను పరిశీలించారు. నెల్లిమంద, కందూరులో సచివాలయ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఏఈ ఆనంద్, మణికంఠ, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టరుకు సత్కారం



రొంపిచెర్ల, డిసెంబరు 31: విద్యుత్‌శాఖలో కొన్ని సంవత్సరాలుగా లైన్‌మేన్‌గా పనిచేసి గానుగచింత లైన్ ఇన్‌స్పెక్టరుగా పదవీ విరమణ పొందిన సి.వేణుగోపాల్ సేవలు ప్రశంసనీయమని పలువురు అన్నారు. ఆదివారం రొంపిచెర్లలో అధికారులు, రైతులు, కుటుంబసభ్యులు ఆయనకు శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించారు. ఆయన చేసిన సేవలు కొనియాడారు. విద్యుత్‌శాఖ ఏడీఈలు నరేంద్ర, కొండయ్య, ఏఈలు రామప్రసాద్‌రెడ్డి, జ్యోతిప్రసాద్, నరేంద్రరెడ్డి, గురుమూర్తి, చిన్నపరెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి పనుల సామాజిక తనిఖీలు



సోమల, డిసెంబరు 31: ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆదివారం సామాజిక తనిఖీ బృంద సభ్యులు పరిశీలించారు. ఈ నేపథ్యంలోనే సోమల వినాయకస్వామి ఆలయం నుంచి తిరుపతి గంగమ్మ ఆలయం వరకు నిర్మించిన సిమెంట్ రోడ్డు పనులను తనిఖీ చేశారు. కూలీల మస్టర్లపై ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి ఎలాంటి అవకతవకలు జరగకుండా నివేదికలు ప్రజావేదికలో వివరిస్తామని తనిఖీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఆర్పీ నాగరాజ, జేఈ ఆనంద్, మణికంఠ, సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై శ్రీవారి ఊరేగింపు



సోమల, డిసెంబరు 31: మండలంలోని సూరయ్యగారిపల్లెలో కొలువుతీరిన వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారిని గరుడ వాహనంపై అలంకరించి పురవీధుల్లో ఊరేగించారు. మంగళవాయిద్యాల నడుమ మహిళలు స్వామివార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో జరిగిన పూజాకార్యక్రమాలను ఉభయదారులు పర్యవేక్షించారు.

అభాగ్యులకు దుప్పట్ల పంపిణీ


పలమనేరు, డిసెంబరు31 : పట్టణంలోని పలువురు అభాగ్యులకు ఆదివారం స్థానిక సామాజిక కార్యకర్త మధుమోహన్‌రావు దుప్పట్లు అందజేశారు. చలికి ఆరుబయటే పడుకొంటూ నిద్రపట్టక ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి వారు ఉన్న చోటుకే వెళ్లి యన దుప్పట్లు అందజేశారు.

ఇదైనా సక్సెస్ అవుతుందా?

● వలంటీర్ల పర్యవేక్షణలో నేటినుంచి రేషన్ పంపిణీ

చౌకదుకాణాల వద్ద పేదలు పడిగాపులు కాయాల్సిన అవసరం లేదు. నేరుగా కార్డుదారుల ఇంటి వద్దకే ఎండీయూ వాహనం ద్వారా సరుకులు అందజేస్తామని వైసీపీ ప్రభుత్వం ఆర్భాటంగా చెప్పింది. కొన్ని రోజులకే తమ వీధి చివరికి కూడా వాహనాలు రావడం లేదంటూ కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ప్రతినెలా 50వేల మందికిపైగా కార్డుదారులైతే వాహనం ఎప్పుడొస్తుందో తెలియక సరుకులకు దూరమవుతున్నారు. తాజాగా వలంటీర్ల పర్యవేక్షణలో సరుకులు పంపిణీ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది.

- చిత్తూరు కలెక్టరేట్


చిత్తూరు గిరింపేటలో రేషన్ పంపిణీ చేస్తున్న ఎండీయూ వాహనం (ఫైల్ ఫొటో)

రేషన్ సరుకుల పంపిణీలో ప్రభుత్వం సోమవారం నుంచి నూతన విధానం అమలు చేయనుంది. ప్రతి గ్రామం, వార్డుల్లో 5-10 మంది కార్డుదారులకు కలిపి ఒక పాయింట్ నిర్దేశిస్తారు. ఎండీయూ వాహనం ఆ ప్రాంతానికి వెళ్లి కార్డుదారులకు సరుకులు పంపిణీ చేయాలి. దీనిని పర్యవేక్షించే బాధ్యతను వలంటీర్లకు అప్పగిస్తున్నారు. పౌరసరఫరాల శాఖకు చెందిన యాప్‌ను వలంటీర్లు తమ సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని ఎప్పటికప్పుడు పంపిణీ వివరాలు అందులో పొందుపరచాలి. ఇందుకోసం ప్రతి వలంటీరుకు నెలకు అదనంగా రూ.750 ఇవ్వనున్నారు. నూతన విధానంపై వలంటీర్లకు అవగాహన కల్పిస్తున్నామని డీఎస్వో శంకరన్ తెలిపారు.

గతంలో చేశారిలా..

ఎండీయూ వాహనం వచ్చే సమయం, ప్రదేశం వివరాలను గతంలో వలంటీర్లు తమ క్లస్టర్ పరిధిలోని వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేసేవారు. కొన్ని రోజులకే ఈ పోస్టులు చేయడం మానేశారు.

బుజ్జగించేందుకేనా..?

కొంతకాలంగా వలంటీర్లు తమకిస్తున్న వేతనం సరిపోవడం లేదని, పెంచాలని, ఉద్యోగాలను క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అక్కడక్కడా ఆందోళనా చేశారు. ఎన్నికల నేపథ్యంలో వీరిని బుజ్జగించడానికే ఈ నూతన విధానం తీసుకొస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. జిల్లాలో దాదాపు 10వేల మంది వలంటీర్లకుగాను ప్రస్తుతం 9,395 మంది పనిచేస్తున్నారు. ప్రస్తుతం పెంచిన మొత్తంతో ప్రతినెలా ప్రభుత్వంపై అదనంగా రూ.70.46 లక్షల భారం పడనుంది.

వారి అవసరం ఏముంది?: డీలర్లు

ఆరు నెలలుగా కార్డుదారులకు కేవలం ఉచిత బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నారు. రాయితీ కందిపప్పు ఊసేలేదు. గోధుమ పిండి, పంచదార నెల విడిచి.. నెల ఇస్తున్నారు. ఇచ్చే అరకొర సరుకుల కోసం వలంటీర్లకు రూ.750 ఇచ్చి, వారితో పర్యవేక్షణ చేయించాల్సిన అవసరం ఏముందని డీలర్లు ప్రశ్నిస్తున్నారు. ఆ ఇచ్చేదేదో తమకే ఇస్తే మరింత బాధ్యతతో సరుకులు పంపిణీ చేస్తాం కదా అని అంటున్నారు.

సంక్రాంతికీ కందిపప్పు కోతే?

సంక్రాంతి పండగకైనా రేషన్ కార్డుదారులందరికీ కందిపప్పు ఇస్తారా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. జిల్లాలో 5.41 లక్షల కార్డులుండగా ఒక్కో కార్డుకు కిలో వంతున 5.41 టన్నుల కందిపప్పు అవసరం. తాజా సమాచారం మేరకు 1.41 టన్నుల కోటా కోత పడినట్లు తెలిసింది. ఇక కందిపప్పుతోపాటు చక్కెర, గోధుమ పిండి, రాగుల కోసం డీడీలు కట్టడానికి డీలర్లు వెనకడుగు వేశారు. దాంతో 1379 మంది డీలర్లలో 25శాతం మందికి జిల్లా యంత్రాంగం రుణసౌకర్యం కల్పించింది. వీరు సరుకులను కార్డుదారులకు అందజేశారు. తీసుకున్న రుణాన్ని బ్యాంకులకు చెల్లించాలి. మరోవైపు జనవరి నెల కోటాగా జిల్లాకు 270 టన్నుల చక్కెర, 200 టన్నుల రాగులు, 25 టన్నుల గోధుమ పిండిని కేటాయించారు.

న్యూ ఇయర్ సందడి



జిల్లావ్యాప్తంగా ఆదివారం సాయంత్రం నుంచే న్యూ ఇయర్ సందడి నెలకొంది. చిత్తూరు నగరంతోపాటు పలు పట్టణాల్లోని ప్రధాన వీధులన్నీ జనంతో కిక్కిరిశాయి. నూతన వస్త్రాలు, పూలబొకేలు, స్వీట్ల కొనుగోళ్లతో దుకాణాలు రద్దీగా కనిపించాయి.

- చిత్తూరు కల్చరల్

జనంతో కిక్కిరిసిన చిత్తూరు చర్చివీధి (ఇన్‌సెట్లో) పూల బొకేలు కొనుగోలు చేస్తూ..

నేడు ‘స్పందన’ రద్దు

చిత్తూరు, డిసెంబరు 31: కలెక్టరేట్‌లో సోమవారం జరగాల్సిన స్పందన కార్యక్రమాన్ని అనివార్య కారణాలతో రద్దు చేసినట్లు కలెక్టర్ షన్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ● ఎస్పీ కార్యాలయంలోనూ స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఎస్పీ రిషాంత్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల దూరప్రాంతాల నుంచి అర్జీదారులు జిల్లా కేంద్రానికి రావద్దని అధికారులు సూచించారు.

రెండు ద్విచక్ర వాహనాల దగ్ధం


కాలిపోయిన వాహనం

పూతలపట్టు, డిసెంబరు 31: పాఠశాల ఆవరణలో ఉంచిన రెండు ద్విచక్ర వాహనాలు దగ్ధమయ్యాయి. పూతలపట్టు ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం ఇద్దరు వ్యక్తులు తమ ద్విచక్రవాహనాలను ఉంచారు. ఆదివారం మధ్యాహ్నం ఆ వాహనాలకు నిప్పంటుకోవడాన్ని చూసి స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులొచ్చి.. స్థానికుల సహకారంతో మంటలను ఆర్పేలోగా ఓ ద్విచక్రవాహనం పూర్తిగా దగ్ధం కాగా, మరో వాహనం సగం కాలిపోయింది. ఈ ద్విచక్రవాహనాలకు ఎవరైనా ఆకతాయిలు నిప్పంటించారా లేక విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కాలిందా అనే విషయం తెలియాల్సి ఉంది. ఈ మేరకు ఎస్ఐ రామ్‌భూపాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమగ్రశిక్ష ఉద్యోగులకు పలువురి సంఘీభావం



ఆర్థిక సాయం అందిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

చిత్తూరు (సెంట్రల్), డిసెంబరు 31: రెగ్యులరైజేషన్ చేయాలనే ప్రధాన డిమాండ్‌తో సమగ్రశిక్ష కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు స్థానిక కలెక్టరేట్ ముందు చేపట్టిన సమ్మె ఆదివారానికి 12వ రోజుకు చేరింది. ఈ క్రమంలో ఉద్యోగులకు పలువురు సంఘీభావం ప్రకటించి ఆర్థిక సాయం అందించారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపీనాథ్‌తో పాటు బంగారుపాళ్యం ఎంఈవో నాగేశ్వరరావు, రమేష్‌బాబు, ఉపాధ్యాయులు లక్ష్మీపతి, ధనంజయులు, మదన్‌మోహన్, జగదీష్ తదితరులు ఆర్థిక సాయం అందించారు. తామంతా ఒకే కుటుంబం అని, మీ సమస్యలు మా సమస్యలేనని టీచర్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష ఉద్యోగులు విల్వనాథం, దేవరాజులు, ఢిల్లీ కుమార్, మూర్తి పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు ప్రణాళికలు సిద్ధం చేయండి: ఎస్పీ



చిత్తూరు, డిసెంబరు 31: అసెంబ్లీ, పార్లమెంటరీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎస్పీ రిషాంత్‌రెడ్డి ఆదేశించారు. ఆదివారం పోలీసు శిక్షణ కేంద్రలో డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలతో నెలవారీ సమీక్ష నిర్వహించారు. ప్రజలు నిర్భయంగా ఓటు వేయడానికి అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు అధికారులు ప్రతి గ్రామాన్నీ సందర్శించి, పల్లెనిద్ర చేయాలని చెప్పారు. పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ఇప్పటినుంచే వాహన తనిఖీలను ముమ్మరంగా చేపట్టాలన్నారు. పెండింగ్‌లోని కేసులపైనా ఆరా తీశారు. నిందితులకు త్వరగా శిక్ష పడేలా చూడాలని సూచించారు. మహిళలు, చిన్నారుల ఫిర్యాదులపై సత్వరం స్పందించాలన్నారు. అనంతరం కేసుల ఛేదనలో ఉత్తమ ప్రతిభ చూపినవారికి, ఆస్పత్రి వద్ద ఔట్‌పోస్టు పోలీసు స్టేషన్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసిన సిబ్బందిని నగదు అవార్డులతో సత్కరించారు. సమావేశంలో ఏఎస్పీ సుధాకర్, ఎస్‌బీ డీఎస్పీ శ్రీనివాసులురెడ్డి, మూడు సబ్ డివిజన్ల డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.



బాబు హయాంలోనే సుభిక్ష పాలన

గంగాధరనెల్లూరు, డిసెంబరు 31: చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పరిపాలన సాగించినప్పుడే ఆంధ్ర రాష్ట్రం సుభిక్షంగా ఉండేదని జిల్లా టీడీపీ యాదవ సాధికారసమితి అధ్యక్షుడు శ్రీధర్‌యాదవ్ అన్నారు. బాబు ష్యూరిటీ... భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నెల్లేపల్లె పంచాయతీ పరిధిలో చిన్నమిట్టపల్లె, పెద్దమిట్టపల్లె గ్రామాల్లో ఆదివారం టీడీపీనేతలతో కలిసి శ్రీధర్‌యాదవ్ ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, బూత్ కన్వీనర్ చిన్నస్వామి, నేతలు వెంకటపతిరెడ్డి, మునికృష్ణారెడ్డి, జయరామిరెడ్డి, కుప్పిరెడ్డి, దామోదరరెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ కరపత్రాల పంపిణీ

విజయపురం: మండలంలోని నారపరాజు కండ్రిగలో టీడీపీ నాయకులు బాబు ష్యూరిటీ... భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రాభివృద్ధికి బాబు చేసిన కృషిని వివరించారు. అనంతరం టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు దశరథరాజు, ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాఘవరాజు, వాసు పాల్గొన్నారు.



వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

నగరి, డిసెంబర్ 31: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని వశిష్ట విద్యాలయం ఆవరణలో ఆదివారం నిరుపేద వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు ఏ. మోహన్ మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాల నిర్వహణలో భాగంగా క్లబ్ తరఫున నిరుపేదలకు తమ వంతు సాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు డాక్టర్ మంజుల, జయరామరాజు, ఎంఈవోలు హరిప్రసాద్‌వర్మ, ప్రభాకర్‌రాజు, రాజరాజేశ్వరి లయన్స్ క్లబ్ సభ్యులు మహ్మద్ షఫీ, అల్లావుద్దీన్, రజనీకాంత్, కోశాధికారి శక్తివేల్, జీవన్ జయచంద్రుడు, మణి తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు అబాకస్ విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న విజయానంద రెడ్డి

చిత్తూరు సిటీ, డిసెంబరు 31: అంతర్జాతీయ స్థాయిలో అబాకస్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులను ఆర్టీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంసీ విజయానందరెడ్డి అభినందించారు. ఈనెల 10వ తేదీన మలేషియాలో నిర్వహించిన అబాకస్ పోటీల్లో చిత్తూరు విద్యార్థులు గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులు ఆదివారం విజయానంద రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా, ఆయన విద్యార్థులను అభినందించారు.

ఐరాలకు చేరుకున్న అయోధ్య అక్షితలు

ఐరాల, డిసెంబరు 31: అయోధ్య శ్రీరామజన్మ భూమి తీర్థక్షేత్ర ట్రస్టు నుంచి ఐరాలకు అయోధ్య అక్షితలు ఆదివారం చేరుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు స్వామి అక్షితలను పాతపాళ్యం నుంచి ఐరాల పుర వీధుల్లో మేళతాళాల మధ్య ఊరేగించారు. ఈసందర్భంగా చిన్నారులు సీతారామలక్ష్మణ వేషాలు వేసుకుని అందరినీ ఆకట్టుకున్నారు. శ్రీరాముడి అక్షితలను గ్రామంలోని ప్రతి ఇంటికి అందేలా చేస్తామని ఐరాల మండల ప్రముఖ్ రాజేష్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్‌రెడ్డి, ప్రసాద్, జిల్లా వీహెచ్‌పీ కార్యదర్శి వడివేలు, వేణుగోపాల్, చంద్రయ్యశెట్టి, నామాహరి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణులకు ప్రత్యేక పూజలు

గంగాధరనెల్లూరు, డిసెంబరు 31: మండలంలోని వేపంజేరిలో వెలసిన లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా ఆదివారం స్వామి, అమ్మవారి విగ్రహాలకు అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. 2024 జనవరి ఫస్ట్‌ను పురస్కరించుకుని వేపంజేరి ఆలయానికి సోమవారం భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకుని సిబ్బంది ముందస్తు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ నల్లా వెంకటేశులురెడ్డి, అర్చకులు విష్ణుస్వామి, గోవిందస్వామి, ద్వివేది, భక్తులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో జడ్పీ సీఈవో తనిఖీలు

చిత్తూరు కల్చరల్, డిసెంబరు 31: నగరంలోని రాజీవ్‌గాంధీరోడ్ తపోవనం రాస్ వృద్ధాశ్రమం, బుద్ధి మాంద్య వికాస్‌విహార్ స్కూల్‌ను జడ్పీ సీఈవో ప్రభాకరరెడ్డి ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు, విద్యార్థులకు నిర్వాహకులు కల్పిస్తున్న వసతి సౌకర్యాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమం, వికాస్‌విహార్‌లో రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఆశ్రమ నిర్వాహకులు ముత్యాలు శెట్టి తదితరులు పాల్గొన్నారు.







రాజ్యాధికారమే లక్ష్యంగా కృషిచేయాలి
- అన్నా రామచంద్ర యాదవ్


యాదవ మహాసభలో సంఘీభావం తెలుపుతున్న నాయకులు

గుడిపాల, డిసెంబరు 31: రాజ్యాధికారమే లక్ష్యంగా కృషిచేయాల్సిన తరుణం ఆసన్నమైందని అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ఉపాధ్యక్షుడు అన్నా రామచంద్ర యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని ఇండియన్ పెట్రోల్‌బంకు సమీపంలో జిల్లా యాదవ సంఘ అధ్యక్షుడు కవితా సురేష్ ఆధ్వర్యంలో మండల యాదవుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి పల్లెనుంచి రాష్ట్రస్థాయి వరకు యాదవ కులస్తులు అగ్రస్థానంలో ఉన్నారని, బ్రిటీష్ పాలకులతో ఐక్యంగా పోరాడి యాదవులు దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చారన్నారు. ఇదిలావుండగా మాజీ ఎంపీపీ నాగరాజ యాదవ్ ప్రత్యేక మీడియా సమావేశంలో మాట్లాడుతూ గతంలో యాదవ సంఘ కమిటీ ఏర్పడిందని, వారిని మరిచారని, ఈనెల 17వ తేదీన ఆత్మీయ యాదవ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత విద్యాశాఖ అధికారి చిట్టిబాబు, యాదవ సంఘ నాయకులు రెడ్డెప్ప, కృష్ణయ్య, గోపి యాదవ్, జగన్నాథ యాదవ్, గురుదేవ యాదవ్, అశోక్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధుడి సేవలో ప్రముఖులు


దేవదాయ శాఖ కమిషనర్‌కు జ్ఞాపికను అందిస్తున్న ఈవో వెంకటేశు

ఐరాల(కాణిపాకం), డిసెంబరు 31: స్వయంభు కాణిపాక వరసిద్ధుడిని ఆదివారం దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, విప్ కాపు రామచంద్రారెడ్డి, జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ మెంబరు సుభాష్‌రామనాథ్ దర్శించుకున్నారు.


చంద్రన్నకు మద్దతుగా నిలుద్దాం


నాయకుడంటే చంద్రన్నే కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

నగరి, డిసెంబర్ 31: విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబుకు మద్దతుగా నిలవడం ద్వారా మన ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడుపుకోవచ్చని టీడీపీ సీనియర్ నాయకులు రామానుజం చలపతి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ లత పేర్కొన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని ఒకటి, మూడవ వార్డుకు చెందిన యువకులతో సామాలమ్మ గుడి వద్ద సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నిజమైన అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకు మద్దతుగా నిలిచేందుకు నాయకుడంటే చంద్రన్నే కార్యక్రమం ద్వారా ఆయన పాలనలో జరిగిన అభివృద్ధి, వ్యవస్థల పనితీరుపై ఇంటింటికి వెళ్లి వివరించనున్నట్లు వారు చెప్పారు.

ఆరు గ్యారెంటీలకు చంద్రబాబు ష్యూరిటీ

నగరి, డిసెంబర్ 31: మహానాడు వేదికగా చంద్రబాబు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.లక్ష లబ్ధి కలిగిస్తామని టీడీపీ పట్టణ అధ్యక్షుడు రమేష్‌బాబు స్పష్టం చేశారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 142వ బూత్ పద్మావతి లేఔట్, 143వ బూత్ లలిత లేఔట్‌లో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న గాలి భానుప్రకాష్‌ను గెలిపించి వైసీపీ దుష్టపాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ జిల్లా కార్యదర్శి బాలాజీ, నాయకులు మురళి, అశోక్, జ్యోతినాయుడు తదితరులు పాల్గొన్నారు.



నేడు సామాజిక పెన్షన్ పంపిణీ లేనట్లే?

చిత్తూరు (సెంట్రల్), డిసెంబరు 31: ప్రతి నెలా ఒకటవ తేదీ నుంచి అర్హులైన లబ్ధిదారులకు అందించే సామాజిక పెన్షన్ పంపిణీ 2024 జనవరి ఒకటవ తేదీన లేన ట్లేనని తెలిపోయింది. ప్రస్తుతం నెలకు రూ.2750కు పెన్షన్ ఇస్తుండగా, జనవరి నుంచి ఆ మొత్తం రూ.3 వేలకు చేరింది. ఈ క్రమంలో తొలి రోజున పెన్షన్ పంపిణీ లేకుండా జన వరి 3వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఆయా నియోజకవర్గాల్లో అధికార పార్టీ ఇన్‌చార్జిల సమక్షంలో పెన్షన్ ఇచ్చేందుకు వైసీపీ ప్రభుత్వం తీర్మానించినట్లు సమాచారం.

సంవత్సరాది సందడి


కేకులు కొనుగోలు చేస్తున్న నగరవాసులు

చిత్తూరు కల్చరల్, డిసెంబరు 31: 2023వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2024వ నూతనసంవత్సరానికి స్వాగతం పలకడానికి నగరవాసులు ఆదివారమంతా సందడి చేశారు. బంధు మిత్రులకు శుభాకాంక్షలు తెలియజేయడానికి పూలబొకేలు, కేకులు కొనుగోలు చేయడానికి నగరంలోని చర్చివీధిలోని పూలు, స్వీట్స్ దుకాణాలు కొనుగోలు దారులతో కళకళలాడాయి. వినియోగదారుల డిమాండును బట్టి అధిక ధరలకు అమ్మి వ్యాపారులు సొమ్ము చేసుకున్నారు. నూతన సంవత్సర వేడుకలకై నగరంలో విద్యుత్ దీపాలంకరణలతో షాపులు, ఆలయాలు, చర్చిలు, మసీదులు మిరుమిట్లుగొల్పాయి. పలు రాజకీయ పార్టీల నాయకులు పోటాపోటీగా విందులు, వినోదాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు.

భూకబ్జాలను అడ్డుకున్నందుకే
'స్వామి'పై తప్పుడు ప్రచారం

పెనుమూరు, డిసెంబరు 31: మండలంలో ఎన్ఆర్ఐ ప్రభుత్వ సలహాదారు జ్ఞానేంద్రరెడ్డి కుటుంబం చేస్తున్న భూకబ్జాలకు అడ్డుపడ్డారనే నేడు నారాయణస్వామిపై ఆయన వర్గం తప్పుడు ప్రచారం చేస్తోందని మండల వైసీపీ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం పెనుమూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కమలాకర్‌రెడ్డి మాట్లాడుతూ నారాయణస్వామికి జగన్ టికెట్ ఇవ్వకపోతే తాను ఆత్మహత్య చేసుకుంటానని శపథం చేశాడు. నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యశోదారెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, నవీన్‌రెడ్డి, జయచంద్రారెడ్డి,అమీన్‌బాయ్, దుర్గారెడ్డి, ధాము, లక్ష్మీపతి, పండరినాథ్, మునేంద్రతదితరులు పాల్గొన్నారు.

గాయపడిన కుటుంబాలకు టీడీపీ ఆర్థికసాయం


ఆర్థిక సాయం చేస్తున్న మురళీ మోహన్

యాదమరి, డిసెంబరు 31: ప్రమాదవశాత్తు గాయపడిన కుటుంబాలకు పూతలపట్టు టీడీపీ ఇన్‌చార్జి మురళీమోహన్ తన వంతు సాయమందించారు. మండలంలోని చి న్నిరెడ్డిపల్లె ముస్లింవాడకు చెందిన ముగ్గురు మైనార్టీలు బండలు కొట్టే పనులు చేసుకునేవారు. ప్రమాదవశాత్తు నల్లమందు పేలి ఈ ముగ్గురు ఇటీవల తీవ్రంగా గాయపడ్డారు. వారిని పార్టీ నాయకులతో కలిసి మురళీమోహన్ ఆదివారం గ్రామానికి వెళ్లి పరామర్శించారు. గాయపడిన ఒక్కో కుటుంబానికి రూ.10వేలు చొప్పున ఆర్థికసాయం అందించారు. మండల టీడీపీ అధ్యక్షులు మురార్జీ, ప్రధాన కార్యదర్శి రబి, జిల్లా అధికార ప్రతినిధి వల్లేరు అమరనాథ నాయుడు, మాజీ ఎంపీపీ రాజమాణిక్యం, నేతలు హిమగిరి, చిత్ర, గుణశేఖర్, మునీర్, హేమయ్య నాయుడు, నాగరాజ, మాబుబాష, మునిరత్నంపాల్గొన్నారు.

చంద్రబాబు మళ్లీ సీఎం కావాలి: టీడీపీ


పుష్పరాజ్, దేవరాజులురెడ్డి, సుబ్రమణ్యంను సన్మానిస్తున్న టీడీపీ నేతలు

గంగాధరనెల్లూరు, డిసెంబరు 31: ఆంధ్ర రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఏర్పడి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు సాధించాలంటే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు మళ్లీ సీఎం కావాలని నెల్లేపల్లె, బుక్కాపట్నం సర్పంచ్‌లు పుష్పరాజ్, దేవరాజులురెడ్డి అన్నారు. వీరు శనివారం కుప్పంలో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. అందులో భాగంగా మండలంలోని నెల్లేపల్లెలో ఆదివారం పుష్పరాజ్, దేవరాజులురెడ్డిలతో పాటు నెల్లేపల్లె మాజీ ఎంపీటీసీ సుబ్రమణ్యంలను టీడీపీనేతలతో కలిసి టీఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి కేతినేని లోకేష్ నాయుడు గజమాలతో సన్మానించారు. పార్లమెంట్ టీడీపీ ఎస్సీసెల్ ప్రధానకార్యదర్శి దేవసుందరం, మండల టీడీపీ ప్రధానకార్యదర్శి జ్యోతీశ్వర్‌రెడ్డి, నేతలు సునీల్ నాయుడు, జ్యోతీశ్వరన్, శేఖర్, సాగర్, మురగయ్య, శ్రీనివాసులు, ప్రశాంత్, గిరి, గోపి, వడివేలు, జయప్రకాష్, రాజేష్‌లు పాల్గొన్నారు.

20 రోజులైనా పట్టించుకోరా?
- ప్రభుత్వ వైఖరిపై అంగన్వాడీల ఆవేదన


కార్వేటినగరంలో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

కార్వేటినగరం, డిసెంబరు 31: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 20 రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోరా అంటూ ప్రభుత్వ వైఖరిపై అంగన్వాడీ వర్కర్లు, సహాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీల న్యాయబద్ధమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తీర్చకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షులు గంగరాజు తెలిపారు. కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు ఆయన సంఘీభావాన్ని ప్రకటించారు. జగనన్న పేరు మీద కోలాటం ఆడి అంగన్వాడీ కార్యకర్తలు నిరసన తెలిపారు. కార్వేటినగరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కార్వేటినగరం, వెదురుకుప్పం, ఎస్ఆర్‌పురం మండలాల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

యూటీఎఫ్
క్యాలెండరు ఆవిష్కరణ

విజయపురం, డిసెంబరు 31: మండల కేంద్రమైన విజయపురం విద్యావనరుల కార్యాలయ ఆవరణంలో ఆదివారం 2014 యూటీఎఫ్ క్యాలెండర్, డైరీని ఎంఈవో ఆంజనేయులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మణిగండన్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వంశీకృష్ణా, మండల యూటీఎఫ్ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

బంగారుపాళ్యం, డిసెంబరు 31: మండలంలోని మొగిలీశ్వర స్వామి ఆలయంలో కరణం కుల సంఘ క్యాలెండర్‌ను సంఘ అధ్యక్షుడు షణ్ముగ పిళ్ళై ఆదివారం ఆవిష్కరించారు. గౌరవాధ్యక్షుడు తులసీరామ్, భాస్కర్ పిళ్ళై, రవీంద్ర ప్రసాద్, సుబ్రహ్మణ్యం పిళ్ళై, శంకర్ పిళ్ళై పాల్గొన్నారు.

విశ్రాంత లెఫ్టినెంట్ కల్నల్‌కు సన్మానం

చిత్తూరు (సెంట్రల్), డిసెంబరు 31: 35వ ఆంధ్రబెటాలియన్ ఎన్‌సీసీ చిత్తూరులో నందు అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పనిచేసి పదవీ విరమణ చేసిన లెఫ్టినెంట్ కల్నల్ రంగనాథ్‌ను కల్నల్ అజయ్‌బస్‌నెట్ కమాండింగ్ అధికారి ఆదివారం స్థానిక కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు ప్రసాద్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జిల్లా కార్యాలయంలో
నూతన సంవత్సర వేడుకలు

- ఎమ్మెల్యే టికెట్ ఎవరికిచ్చినా గెలిపించుకుంటాం: గీర్వాణి చంద్రప్రకాష్


కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

చిత్తూరు సిటీ, డిసెంబరు 31: టీడీపీ చిత్తూరు అసెంబ్లీ టికెట్ ఎవరికిచ్చినా గెలిపించుకుంటామని మాజీ జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి చంద్రప్రకాష్ అన్నారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆదివారం రాత్రి 2024 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయానికి విద్యుద్దీపాలంకరణ చేశారు బాణాసంచా పేల్చి, పార్టీ నేతలు, కార్యకర్తల నడుమ నూతన సంవత్సర కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, ఉపాధ్యక్షుడు కాజూరు బాలాజి, మాజీ మేయర్ కటారి హేమలత, వైవీ రాజేశ్వరి, నేతలు బద్రి నారాయణ, గురజాల జగన్‌మోహన్, గురజాల చెన్నకేశవ నాయుడు, సుబ్బానాయుడు, చిట్టిబాబు, కాజూరు రాజేష్, జనసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం


క్రీడాకారులతో నిర్వాహకులు

ఐరాల, డిసెంబరు 31: మండల కేంద్రమైన ఐరాలలోని పాతపాళ్యం వద్ద ఆదివారం టీడీపీ, జనసేన నాయకులు కలసి క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. టోర్నమెంట్‌లో పాల్గొడానికి 35 టీమ్‌లు విచ్చేసినట్లు నిర్వాహకులు, దాతలు మోతుకూరి సోమశేఖర్ నాయు డు, సన్నపనేని వెంకటేష్ తెలిపారు. టోర్నమెంట్‌ను జనవరి 13వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. చిత్తూరు మాజీ కార్పొరేటర్ వసంత్ నాయుడు, టీడీపీ సీనియర్ నాయకుడు జయచంద్రయ్య, జనసేన పార్టీ ఇన్‌చార్జి చైతన్య, ప్రతాప్ నాయుడు, మనోహర్ నాయుడు, నటరాజ్, ప్రసాద్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి గుడిలో హుండీ చోరీ


తాళాలు పగుల గొట్టిన దృశ్యం

వెదురుకుప్పం, డిసెంబరు 31: వెదురుకుప్పం మండలం మాకమాంబాపురం గ్రామ సమీపంలో ఉన్న ప్రసన్న పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ హుండీ చోరీకి ఆదివారం పట్టపగలే దుండగులు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. గర్భగుడి ఆలయ తాళాలను పగులగొట్టిహుండీలో నగదు దోచుకెళ్లినట్లు తెలిపారు. చోరీదారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు కోరారు.

అంగన్‌వాడీ టీచర్ మృతికి సంతాపం

గుడిపాల, డిసెంబరు 31: మండలంలోని శ్రీరంగంపల్లి అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తున్న మల్లిగ ఆదివారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందింది. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు జనార్దన్, నాయకులు అన్బు, వరదయ్య, సాయి, దానియేల్ నివాళులర్పించారు.